Toppersnotes®
Unleash the topper in you

# APPSC

## Group - I

Andhra Pradesh Public Service Commission

Volume - 8

భారతీయ సమాజం (Indian Society)

SIERRA INNOVATIONS

# സൂചിക


| S.N. | Content | P.N. |
|---|---|---|
| | **ఇండియన్ సొసైటీ (Indian Society)** | |
| | **UNIT – 1** | |
| 1. | భారతీయ సామాజిక నిర్మితి | 1 |
| 2. | భారతీయ సమాజం - లక్షణాలు | 3 |
| 3. | వివాహం | 7 |
| 4. | కుటుంబం | 11 |
| 5. | బంధుత్వం | 16 |
| 6. | తెగ | 19 |
| 7. | కులం | 25 |
| 8. | మతం | 30 |
| 9. | జాతి | 40 |
| 10. | మహిళలు | 41 |
| | **Unit – 2** | |
| 11. | సామాజిక సమస్యలు | 47 |
| 12. | కులతత్వం - అస్పృశ్యత | 49 |
| 13. | ప్రాంతీయతత్వం / ప్రాంతీయవాదం | 52 |
| 14. | బాలల దుర్వినియోగం | 56 |
| 15. | మహిళలు – హింస | 62 |
| 16. | బాల కార్మిక వ్యవస్థ | 68 |
| 17. | యువత అశాంతి మరియు ఆందోళన | 73 |

| Unit – 3 | | |
|---|---|---|
| 18. | ప్రభుత్వ విధానం | 79 |
| 19. | సంక్షేమ యంత్రాంగం | 81 |
| 20. | షెడ్యూల్డ్ కులాల సంక్షేమం | 82 |
| 21. | మైనార్టీలు | 86 |
| 22. | గిరిజనుల సంక్షేమం | 90 |
| 23. | వెనుకబడిన తరగతులు | 98 |
| 24. | మహిళల సంక్షేమం | 102 |
| 25. | బాలల సంక్షేమం | 108 |
| 26. | దివ్యాంగులు - సమస్యలు & సంక్షేమం | 116 |
| 27. | చాప్టర్ వైజ్ ప్రాక్టీస్ ప్రశ్నలు -జవాబులు | |

1

CHAPTER

# భారతీయ సామాజిక నిర్మితి

# Indian social structure

## భారత సమాజ ముఖ్య లక్షణాలు

భారతదేశంలో ప్రాచీన కాలం నుంచి అనేక ప్రాంతాల నుండి అనేక జాతులు వచ్చి స్థిరపడిపోయాయి. కాలక్రమంలో ఆ జాతులు పరస్పరం కలిసిపోయి, కొన్ని ఉపజాతులుగా రూపొందడం జరిగింది. ఈ జాతుల పుట్టుపూర్వోత్తరాలను గురించి తెలుసుకోవడానికి పరిశోధనలు కొనసాగుతూనే ఉన్నాయి. భారతదేశంలోని జాతుల లక్షణాలను గురించి స్పష్టంగా చెప్పడానికి తగినన్ని ఆధారాలేమీ లేవు. ఎంతో మంది శాస్త్రజ్ఞులు ఎన్నో రకాల సిద్ధాంతాలను రూపొందించారు కాని, వాటిలో చాలా వరకు కేవలం ఊహాజనితాలని మాత్రమే అనవచ్చు.

Father of World Sociology - ఆగస్ట్ కోమ్ట్

Father of 2nd World Sociology - హెర్బర్ట్ స్పెన్సర్

Mother of Indian Sociology - ఐరావతీ కార్వే

Mother of World Sociology - హ్యారియేట్ మార్టినో

Father of Indian Sociology - G.S.ఘుర్యే

## Books:

1. Caste, Race in India
2. Caste, Class & Occupation

Sociology అనే పదం 2 భాషా పదాల కలయిక వల్ల ఏర్పడింది

1) లాటిన్ భాషలో "SOCIOUS" అనగా - సమాజం/సహచరుడు/మిత్రుడు/సోదరుడు/కామ్రేడ్స్
2) గ్రీకు భాషలో "LOGOS" అనగా - అధ్యయనం/శాస్త్రం/పరిశీలన అని అర్థం.

సోషియాలజీ అనే పదాన్ని మొదటగా ఉపయోగించినది - ఆగస్ట్ కోమ్ట్ (1838 ఫ్రెంచ్)

## ఇతని పుస్తకాలు

1) The course in Positive Philosophy

2) A General view of Positivism

జాన్ స్టువర్ట్ మిల్: సోషియాలజికి బదులుగా Ethnology అనే పదాన్ని వాడాడు.

ఇయాన్ రాబర్ట్సన్ అనే సామాజికవేత్త సోషియాలజిఅనే గ్రంథంలో ఈ శాస్త్రం ఆవిర్భవించడానికి గల కారణాలను తెలియజేశాడు.

## సమాజ శాస్త్రం–నిర్వచనాలు :

**ఆక్స్ పర్డ్ నిఘంటువు :** సమాజం, సామాజిక ప్రవర్తనల స్వభావం, అభివృద్ధులను గురించి శాస్త్రీయంగా అధ్యయనం చేసేదే సామాజిక శాస్త్రం.

**ఆగస్ట్ కోమ్ట్ :** ప్రాకృతిక న్యాయాలకు లోబడిన సామాజిక దృగ్విషయాల శాస్త్రమే సమాజశాస్త్రం. ఈ న్యాయాలను కనుగొనడమే ఈ శాస్త్ర లక్ష్యం.

**మాక్స్ వెబర్:** సామాజిక చర్యలను వివరణాత్మకంగా అవగాహన చేసుకోవడానికి ప్రయత్నించడం ద్వారా వాటి కార్యాచరణ సంబంధాల వివరణనిచ్చే శాస్త్రమే సమాజశాస్త్రం.

**హెచ్. ఫెయిర్ చైల్డ్:** మానవుడికి, అతని మానవ పరిసరానికి మధ్య గల సంబంధాల అధ్యయనమే సమాజశాస్త్రం.

**గిల్లిన్, గిల్లిన్:** మానవుల మధ్య సంబంధాల నుంచి ఆవిర్భవించే పరస్పర అధ్యయనమే సమాజ శాస్త్రం.

**జిన్స్ బర్గ్ :** మానవ పరస్పర చర్యలు, పరస్పర సంబంధాలు, వాటి పరిస్థితులు, ఫలితాల అధ్యయనమే సమాజశాస్త్రం

**సోరోకిన్:** సామాజిక సాంస్కృతిక దృగ్విషయాన్ని, దాని సాధారణ రూపాలను, రకాలను, బహుళ పరస్పర చర్యలను వివరించే సాధారణ శాస్త్రమే సమాజశాస్త్రం

**మెకైవర్:** మనం సమాజం అని పిలిచే సంబంధాల అల్లిక, సామాజిక సంబంధాలను వివరించేదే సమాజ శాస్త్రం

**ఎమైల్ దుర్ఖైయిమ్:** సంస్థల శాస్త్రమే సమాజశాస్త్రం

సామాజిక నిర్మితి - అర్థం:

Unleash the topper in you

సామాజిక నిర్మితి అనే పదాన్ని మొదటగా వాడినది - హెర్బర్ట్ స్పెన్సర్, ఎమైలీడర్రైమ్.

సమాజం దాని స్వంత నిర్మాణమే సామాజిక నిర్మితి

సామాజిక నిర్మాణంలో వ్యక్తులే భాగాలు

'సామాజిక నిర్మితి' అనేది సమాజశాస్త్రం యొక్క ప్రాథమిక భావనలలో ఒకటి మాత్రమే.

నిర్మితి అనగా ఆంగ్లంలో - Structure

Structure అనగా 'భవన నిర్మాణం' లేదా 'భాగాల అమరిక' అని అర్థం.

వ్యక్తులు మారినప్పటికి Structure కొనసాగింపు జరుగుతూనే ఉంటుంది

**భారతీయ సమాజ ప్రధాన లక్షణాలు :**

★ ఒక సమాజంలో ప్రజల జీవన విధానం వారు నివసించే భౌగోళిక, వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

★ మన భారతీయ సామాజిక లక్షణాలు పాశ్చాత్య సామాజిక లక్షణాలతో చాలా అంశాల్లో విభేదిస్తాయి.

★ మన భారతదేశంలో గల భౌగోళిక, వాతావరణ పరిస్థితుల్లో కనబడే వైవిధ్యం భారతీయుల జీవన విధానం మీద ప్రభావం చూపుతుంది.

★ భారతీయుల శారీరక నిర్మాణం, వేషభాషలు, ఆచార సాంప్రదాయ ఆహారపు అలవాటు, కట్టుబాట్లు, ఆశయాలు మొదలయినవి భిన్నంగా ఉంటాయి.

★ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన సామాజిక సంస్కృతి మన భారతీయులది.

★ నెహ్రూ - The Discovery of Indiaలో భిన్నత్వంలో ఏకత్వం అనే పదబంధాన్ని వాడాడు.

★ పితృస్వామిక కుటుంబ వ్యవస్థ యొక్క ప్రాబల్యం భారతదేశంలో ఎక్కువగా ఉంటుంది.

★ దేశంలో విభిన్న మతాలు హిందూ, ఇస్లాం, బౌద్ధమతం, జైనమతం, పార్సీ, క్రైస్తవ మతాలతో పాటు గిరిజనులు మత విధానాలు విభిన్నంగా ఉంటాయి.

★ వివిధ మతాలలో, తెగలలో, జాతులలో కుటుంబ వ్యవస్థ విభిన్నంగా ఉంటుంది.

Toppersnotes Unleash the topper in you

2
CHAPTER

# భారతీయ సమాజం - లక్షణాలు
# Indian Society - Characteristics

**భారత సమాజం చారిత్రక నేపథ్యం :**

భారత సమాజానికి సంబంధించిన లిఖితపూర్వక రికార్డులు క్రీ. పూ.3వ శతాబ్దం నుండి లభిస్తున్నాయి.

మెగస్తనీస్ (గ్రీక్ చరిత్రకారుడు) యొక్క ఇండికా గ్రంథం ప్రకారం

**భారత సమాజం ఏడు వర్గాలుగా విభజించ బడినది. అవి :**

1. తత్వవేత్తలు - పవిత్ర సంస్కారాలు, యజ్ఞయాగాలను నిర్వహించేవారు
2. మంత్రులు, రాజుయొక్క సలహాదారులు
3. యుద్ధం చేసేవారు.
4. తనిఖీదారులు (ఇన్స్పెక్టర్స్)
5. గృహ యజమానులు - జనాభాలో అత్యధికులు
6. వ్యాపారస్తులు, శారీరక శ్రమ చేసేవారు.
7. ప్రశుపాలకులు వేటగాళ్ళు

అబుల్ ఫజల్ తన యొక్క ఐని-ఇ-అక్బరీ గ్రంథంలో మొగలుల కాలంనాటి హిందూ సామాజిక వ్యవస్థను, బంధుత్వ వ్యవస్థాపని ఆధారంగా ఏర్పడిన సామాజిక సంవర్గాలను వివరించాడు.

ద్యూర్తే బార్బోజా (పోర్చుగీస్) భారత సమాజపు సాంస్కృతిక లక్షణాలను పేర్కొన్నాడు.

ఈ క్రింది లక్షణాలను భారత సమాజం కలిగి ఉన్నది.

**భారత సమాజ లక్షణాలు**

1. **భౌగోళిక వైవిధ్యం (Geographical Diversity):**

 భారత సమాజం ప్రధాన లక్షణం భిన్నత్వం.

 ఈ భిన్నత్వానికి ప్రధాన కారణం విభిన్నమైన భౌగోళిక అంశాలు.

 ఉదా : పర్వతాలు, తీర మైదానాలు, అడవులు, శీతోష్ణస్థితి మొ॥వి.

2. **మతపరమైన వైవిధ్యం (Religious Diversity):**

 భారత సమాజం విభిన్న మతాలకు నిలయం.

 దేశంలో ప్రధానమైన మతం - హిందూమతం (సర్వమతాలకు సంగ్రహాలయం)

 దేశంలో మైనారిటీ సామాజిక వర్గాలు - ముస్లిం, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు.

 కుల వ్యవస్థ :

 ఎమ్.ఎన్.శ్రీనివాస్ ప్రకారం పరిమిత సమూహం నియమిత సంబంధాలు గల ప్రజల సమూహమే కులం. ఇది హిందూ సమాజ ముఖ్య లక్షణం. ఇది వర్ణవ్యవస్థ నుండి ఆవిర్భవించినది.

 హిందూ మత ప్రభావం వలన ఇస్లాంలో, క్రిస్టియానిటీలో కులవ్యవస్థ వివిధ అంతస్థుల రూపంలో కనపడుతున్నది.

**ఉదా:**

1) ఇస్లాం - ఇందులో ఉన్నత హోదా గల వారిని అష్రాఫ్ (జెంటిల్మెన్) అని, నిమ్న సామాజిక వర్గాలను కమీన్ అని అంటారు. మరొక వర్గీకరణలో అష్రఫ్లను (షేక్) సయీద్, మొఘల్, పఠాన్లుగా, అజ్లాఫ్లను కిందోబి, దర్జీ తరగతులుగా విభజించారు.
2) క్రైస్తవం — రెడ్డి క్రిస్టియన్లు, కమ్మ క్రిస్టియన్లు, తమిళ క్రిస్టియన్లు, మాల క్రిస్టియన్లు మొ॥
3) సిక్కులు - జాట్ సిక్కులు, మహజాభి సిక్కులు.

**జాతి విభాగాలు :**

జైవిక వారసత్వ, శారీరక భాషాప్రాతిపదికన ఏర్పడిన మానవ సమూహమే జాతి. భారత సమాజం వివిధ జాతుల ప్రదర్శనశాల' India as Ethnological Museum అని అన్నది - వి.ఎ.స్మిత్.దేశంలో విభిన్న భౌగోళిక, సాంస్కృతిక పరిస్థితుల దృష్ట్యా అనేక మంది శాస్త్రవేత్తలు (రిస్లే) రుగ్గిరి "హెడెన్. ఇక్ స్టైడ్, గుహ, సర్కార్ జాతులను చాలా రకాలుగా వర్గీకరించారు.

**భాషా విభాగాలు :**

భారత సమాజం విభిన్న భాషలకు కేంద్రం సమాజంలో భాషా సమైక్యతను సాధించడానికి కారణమైన భాషగా సంస్కృతం పిలవబడుతుంది. ఈ భాష ప్రాచీన భారతదేశ చరిత్రలో అధికార భాషగా కొనసాగింది.

సంస్కృతభాష భారతీయుల ఉమ్మడి జాతీయ వారసత్వమని సుప్రసిద్ధ చరిత్రకారుడు ఫణిక్కర్ వర్ణించాడు.

భారతదేశ అధికార, పాలనాపర, చట్టపర భాష హిందీ & ఇంగ్లీస్

భారత రాజ్యాంగంచే గుర్తింపబడ్డ భాషలు 22 (8వ షెడ్యూల్)

రాజ్యాంగం అమలులోకి వచ్చినపుడు 8వ షెడ్యూల్లో గల భాషల సంఖ్య - 14

**ఇండో ఆర్యన్ భాషా కుటుంబం:**

భారత్ లో అత్యధిక ప్రజానీకం (74%) మాట్లాడే భాషలు ఈ సమూహం కిందికి వస్తాయి.

ఉదా : హిందీ, బెంగాలీ, మరాఠీ, గుజరాతీ, ఒరియా, పంజాబీ, బీహారీ, రాజస్థానీ, అస్సామీ, సంస్కృతం, సింధీ, ఉర్దూ, కాశ్మీరీ.

**ద్రవిడియన్ భాషా కుటుంబం:**

దీనిని మాట్లాడే ప్రజల శాతం - 25%

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు అనేక గిరిజన భాషలు కూడా ఈ సమూహంలో కలవు.

దీనిలో అతి ప్రాచీన భాష - తమిళం.

అత్యధిక మంది ప్రజలు మాట్లాడే ద్రావిడ భాష - తెలుగు.

**ఆస్ట్రిక్ భాషా కుటుంబం ఆస్ట్రో– ఏసియాటిక్ భాషా కుటుంబం:**

మధ్య భారత్లోని గిరిజన తెగలు మాట్లాడే భాషలు.

ఈ భాషలకు లిపి లేదు.

ఉదా : 1) సంతాలి (జార్ఖండ్, బీహార్) 2) ముండా (జార్ఖండ్) 3) హో జార్ఖండ్

సైనో-టిబెటన్ భాషా కుటుంబం:

ఈశాన్య రాష్ట్రాల్లో ఖాసా భావి నాగా మిజో తదితర తెగలు మాట్లాడే భాషలు (భాషల పేర్లు కూడా ఇవే) దీనికిందికి వస్తాయి.

**ఇండో యూరోపియన్ భాషా కుటుంబం:**

బ్రిటీష్, పోర్చుగీసు, ఫ్రెంచి దేశాల భాషలను చాలా మంది మనదేశంలో కూడా మాట్లాడుతారు.

పై భాషలే కాకుండా రాజ్యాంగం గుర్తించని అనేక గిరిజన భాషలు కూడా కలవు.

NOTE : Encyclopedia of Social Sciences వారు దేశంలో భాషలను 5 సమూహాలు వర్గీకరించారు. అవి

ఎ) ఇండో ఆర్యన్ భాషా కుటుంబం

బి) ద్రవిడియన్ భాషా కుటుంబం

సి) ఆస్ట్రిక్ భాషా కుటుంబం

డి) సైనో-టిబెటన్ భాషా కుటుంబం

ఇ) నిగ్రోయిడ్ భాషా కుటుంబం

**ఉమ్మడి కుటుంబం :**

3 లేదా 4 తరాలకు చెందిన రక్త సంబంధీకులు కలిసి నివసించడం వలన ఏర్పడే సంస్థనే ఉమ్మడి కుటుంబం అంటారు.

ఉమ్మడి కుటుంబాల వల్ల వ్యక్తుల మధ్య సహకారం, సమిష్టితత్వం పెంపొందించబడును.

## గ్రామీణ సమాజం (Rural Society):

భారత సమాజం ప్రధానంగా గ్రామీణ సమాజం.

గాంధీజి ప్రకారం “దేశం గ్రామాలలో నివసిస్తుంది” (India Lives in its Villages).

2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామీణ జనాభా : 83.3 కోట్లు (68.84%),

## భిన్నత్వంలో ఏకత్వం (Unity in Diversity):

భారత సమాజం విభిన్న మతాలు, భాషలు, కులాలు కలిగి ఉన్నప్పటికీ ప్రజల మధ్య ‘మనమందరం ఒక్కటే’ అనే భావనను దృఢంగా కలిగిఉన్నది. ఏకత్వమనగా సమగ్రత ఇది ఒక మానసిక స్థితి.

ప్రపంచంలో ఏ రాజ్యం, ఏ దేశం సాధించని ఏకత్వాన్ని మన దేశం సాధించినది.

జవహర్లాల్ నెహ్రూ తన పుస్తకంది డిస్కవరీ ఆఫ్ ఇండియా'లో భారతీయ ఏకత్వమనేది బయట నుండి సంగ్రహించింది కాదని "ఇది నమ్మకాలు, ఆచారాలను పాటించే లోతైన విషయంగా, ప్రతి విషయాన్ని రకాలను ఉత్సాహపరుస్తూ స్వీకరించేది"గా పేర్కొన్నాడు. భారతదేశాన్ని వివరిస్తూ నెహ్రూ "భిన్నత్వంలో ఏకత్వం" అనే పద బంధాన్ని తొలిసారిగా వినియోగించాడు.

### జాతుల వర్గీకరణ :

భారతీయ ప్రజల ఖచ్చితమైన మూలం దొరకడం కష్టం. రామా పిథికస్ అనే జాతి ఉత్తర, పశ్చిమ హిమాలయాల్లో శివాలిక్ పర్వత శ్రేణుల్లో కనిపించింది. ఈ జాతి 14 మిలియన్ సంవత్సరాల క్రితం నివసించిన మొదటి తరం మానవునిగా నమ్ముతారు. ఈ జాతితో పోలిన మరో 'ఆస్ట్రలో పిథికస్' జాతి భారతదేశంలో 2 మిలియన్ సంవత్సరాల క్రితం నివసించినట్లుగా గుర్తించారు ఈ అస్ట్రలో పిథికస్' జాతికి 'రామా పిథికస్ జాతికి మధ్య 12 మిలియన్ సంవత్సరాల ఆవిర్భావ అంతరం కనిపిస్తుంది. భారత్ లో చాలామంది శాస్త్రవేత్తలు జాతులను వివిధ రకాలుగా వర్గీకరించారు. కాని అందరికన్నా గుహ వర్గీకరణ ఆమోదించదగ్గది.

### బి.ఎస్.గుహ–వర్గీకరణ (1937):

ఇతను భారత్లో మొదటి ఆంత్రపాలజీ డాక్టరేట్. ఇతను ASI (ఆంత్రొపోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) కు మొదటి డైరేక్టర్ 1945-54 ఇతని వర్గీకరణ శాస్త్రీయమైనది. భారతదేశంలో ఆమోదించబడినది. ఇతను జాతులను 6 రకాలుగా వర్గీకరించారు.

### నీగ్రోటోలు

ఈ జాతి వారు భారత సమాజంలో పురాతన మానవులు.

వీరు ఆఫ్రికా నుండి అరేబియా, ఇరాన్, బెలూచిస్థాన్ మీదుగా మనదేశానికి వచ్చారు.

### లక్షణాలు :

పొట్టితనం శరీరం రంగు నలుపు దుబ్బ ముక్కు

ఉదా: అస్సాం - అంగామీ - నాగా జాతులు,

తూర్పు బీహార్ - రాజమహల్ కొండ జాతులు,

ఆంధ్రప్రదేశ్ - యానాదీలు

తమిళనాడు - ఎరుంబు.

వైనాడ్ (కేరళ) - ఇరుల, కడారులు,

కొచ్చిన్ (కేరళ) - పనియన్లు.

అండమాన్-నికోబార్ దీవులు - జార్వా ఓంగ్ గ్రేట్ అండమానీస్, సెంటినెల్స్

### ప్రోటో–ఆస్ట్రలాయిడ్ లు :

వీరు నీగ్రిటోల అనంతరం పశ్చిమ ఆసియా (West Asia) నుండి మనదేశానికి వచ్చారు.

భారత సమాజంలో, మొట్టమొదట వ్యవసాయం ప్రారంభించినది ఈ జాతివారే అని చరిత్రకారుల అభిప్రాయం. మాతృదేవతారాధన వీరితో ప్రారంభమైంది. మనదేశంలో అధిక సంఖ్య 7 ఉన్నది ఈ జాతి వారే

### లక్షణాలు

గోధుమరంగు శిరోజాలు, దట్టమైన వెంట్రుకలతో పొడవైన తల్ల, వెడల్పైన నాసిక, ఉబ్బెత్తుగా ఉన్న దవడ, చిన్నగడ్డం, గోధుమనుండి నలుపురంగు శరీరం, ఎత్తు తక్కువ

ఉదా: మధ్య భారతదేశం

సంతాల్స్, ముందా, లక్కాకోలు, కొరవలు,

ఆంధ్రప్రదేశ్, ఒడిషా – గదబ

మంగోలాయిడ్స్ :

భారతదేశానికి వచ్చి స్థిరపడిన విదేశీయులలో వీరు చివరివారు

వీళ్ళు హిమాలయ పర్వతపాద ప్రాంతాలలోను, ఈశాన్య భారత ప్రాంతాలలోను వ్యాపించి ఉన్నారు.

నికోబార్ దీవులలోని షాంపేన్, నికోబారీస్ ఈ జాతివారే.

### లక్షణాలు :

శరీరం మీద, ముఖం మీద రోమాలు అంతగా ఉండవు. కళ్ళు ఏటవాలుగా ఉంటాయి. పై కనురెప్పపై ముడత (ఎపీకాంతిక్ ముడత) ఉంటుంది.

శరీరం రంగు - పసుపు, శిరస్సు గుండ్రము.

మెడిటరేనియన్లు/ద్రవిడియన్ లు :

వీరు ఆర్యులు రాకమునుపే మన దక్షిణ భారతదేశంలో (ద్రావిడ దేశం) నివసించి ఉన్నారు.

వీరు దేశ జనాభాలో 20% వరకు ఉన్నారు. వీరి ప్రధాన భాష - ద్రావిడ భాష

**లక్షణాలు :**

వీరు శారీరక లక్షణాలలో నిగ్రిటో ప్రోటో ఆస్ట్రలాయిడ్లను పోలి ఉంటారు.

శరీరం రంగు - నలుపు, వెడల్పాటి నాసిక, ఒత్తు జుట్టు,

వెస్ట్రన్ బ్రాఖీసెఫాలు: మధ్య చారవ దీరంలో వున్నాలు.

వీరు అల్పసంఖ్యలో ఉన్న జాతి. పొడవైన తల ఉండడం ప్రత్యేక లక్షణం. ఇందులో 3 ఉపతెగలున్నాయి.

**ఎ) ఆల్పినాయిడ్ లు :**

లక్షణం : దేహం తెల్లగా ఉంటుంది. ముఖం, శరీరంపై రోమాలు దట్టంగా ఉంటాయి.

వీరు గుజరాత్(బనియాలు), బెంగాల్లోను (కాయస్థ) ఉన్నారు.

**బి) డైనారిక్ లు**

లక్షణం : శరీరం నలుపురంగు, తల బ్రాఖీ సెఫాలిక్ రకం, శరీరం పొడవు ఎక్కువ, ముక్కు ఉబ్బెత్తుగా ఉంటుంది. క్రూర్గు (కర్ణాటక), ఒడిశాలలో ఎక్కువగా ఉన్నారు.

**సి) ఆర్మినాయిడ్ లు:**

లక్షణం : 'శరీరం కపిల వర్ణపు తెలుపు, బ్రాఖీసెఫాలిక్ తల, ముక్కు సన్నగా, పొడవుగా ఉంటుంది.

బొంబాయిలోని పార్శీలకు ఈ లక్షణాలు ఉన్నాయి.

**నార్డిక్లు / ఇండో ఆర్యన్ లు:**

వీరు ఇరాన్ ప్రాంతం నుండి వలస వచ్చారు (క్రీ.పూ. 2000-1500 సం॥రాల మధ్యకాలంలో).

వీరివల్ల భారత్ సంస్కృతి, నాగరికతలలో పెను మార్పులు వచ్చాయి.

వీరు మనదేశంలో సుమారుగా 75% వరకు ఉన్నారు.

వీరు మహాయోధులు, సాహసికులు అగుటచే ద్రావిడులను జయించినారు.

నివాసం : పశ్చిమ, ఉత్తర పంజాబ్, రాజస్థాన్, జమ్మూ & కాశ్మీర్,

**లక్షణాలు :**

వీరు అందమైనవారు, తెల్లని శరీర రంగును కలిగి, అజానుబాహులై శిరోజాలతో నీలినేత్రాలతో, బలిష్టమైన శారీరక నిర్మాణాన్ని కలిగి ఉంటారు.

**నోట్ :** భారత సమాజంలో విభిన్న జాతులకు చెందిన ప్రజలు నివసిస్తున్నప్పటికి 'జాతి చైతన్యం' తక్కువగా ఉన్నట్లు హార్సన్ హాంట్ అనే సమాజ శాస్త్రవేత్త పేర్కొన్నాడు.

# 3 CHAPTER

# వివాహం
# Marriage

భారతీయ సామాజిక నిర్మితికి గల మూలస్తంభాల్లో వివాహ సంస్థ ఒకటి. వివాహం పవిత్రమైనది. భారతదేశంలో భగవంతుడు మనకు అప్పజెప్పిన భాధ్యతల్ని నిర్వహించడానికి మనం వివాహం చేసుకుంటామని భావిస్తారు. స్త్రీ, పురుషులు రెండు జీవనమానపు విభాగాలు వివాహం ద్వారా ఒకటవుతారు. భార్యభర్తలు సంసారమనే రథానికి 2 చక్రాలు. వీరిద్దరి మధ్య సంఘర్షణ ఏమీ ఉండదు. వీరు ఒకరికొకరు పరస్పర పూరకంగా ఉంటారు.

వాహం ఒక జైవిక అవసరమే కాదు. ఒక పవిత్ర సంస్కారం. రెండు భాగాలు మానసికంగా మమేకం అయ్యే సంస్థ. వివాహం అనేది జన్మజన్మల బంధం. వివాహం ఒక సామాజిక వ్యవస్థ. (Marriage is a social institutions) ఇది విశ్వజనీనం.

**వివాహం –లక్షణాలు**

| క్ర.స | వివాహం | లక్షణాలు |
|---|---|---|
| 1 | నియమావళి | వివాహం ఎందుకు? వివాహం ఆశయాలు ఏమిటి? |
| 2 | జీవిత భాగస్వామి ఎంపిక | భాగస్వామి ఎంత వయస్సు ఉండాలి. శారీరక పరిస్థితులు ఏమిటి?<br>'మను' ప్రకారం: 24 సం॥ పురుషునికి - 8 సం॥ స్త్రీకి, : 30 సం॥ పురుషునికి - 12 సం॥ స్త్రీకి<br>అనారోగ్య పరిస్థితులు గల కుటుంబం - వధువును స్వీకరించరాదు<br>చర్మంపై దళసరి రోమాలు - వధువును స్వీకరించరాదు<br>మగ సంతానం లేని కుటుంబం - వధువును స్వీకరించరాదు<br>వివాహ విధానం: 1. కన్యాదానం 2.వివాహ హోమం, 3.పాణిగ్రహణం,4. లాజహోమం, 5.అగ్ని పరిణయనం,6. అశావిరోహణం,7. సప్తపది, 8.అరుంధతి |
| 3 | ఆర్థిక వ్యవహారాలు | ఆదిమ, రైతాంగ సమాజాల్లో ఇప్పటికీ ఈ కన్యాశుల్కం పేరుతో స్త్రీ తల్లిదండ్రులకు పురుషుడు కొంత సొమ్ము చెల్లించడం గానీ, వరకట్నం క్రింద పురుషుడికి కొంత సొమ్మును స్త్రీ తల్లిదండ్రులు ఇవ్వడం ఆచారంగా ఉంది.<br>హిందూ వారసత్వ చట్టం - 1956 ప్రకారం స్త్రీ ధనంపై సంపూర్ణ అధికారం స్త్రీకే చెందును.<br>ఆర్థిక లావాదేవీలు:<br>ఇది ప్రస్తుతం వివాహ లక్షణాల్లో అతి ముఖ్యమైన లక్షణం. ఉదా: కన్యాశుల్కం, వరకట్నం.<br>1. "ఓరాన్" తెగలో కట్నం అనగా "బట్టలు"<br>2. "అదామినాగా" తెగలో "180 బస్తాల వరి ధాన్యం".<br>3. "కోకా" తెగలో "మత్తు పదార్థాలు".<br>4. "హో" మరియు "ముండా" తెగలో "ఆవులు".<br>5. "పశ్చిమ బెంగాల్" తెగలో - "సింధూర ధణి, కుంకుమ భరణి".<br>6. ఆంధ్రప్రదేశ్ లో వివాహ లక్షణం - ధనం, బంగారం, ఆస్తులు<br>7. తెలంగాణలో వివాహ లక్షణం - ధనం, బంగారం, ఆస్తులు. |

| | | |
|---|---|---|
| 4 | ఆచారాలు | వివాహ సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు, రంగులు పూసుకోవడం, బంతి ఆట మొ॥వి. |
| 5 | నిర్దిష్ట నియమావళి | ఏ వ్యక్తిని వివాహం ఆడకూడదో తెల్పును.- వివాహ సంబంధాలు ఉండరాదు<br>తల్లి-కొడుకు మధ్య, తండ్రి-కూతురు మధ్య ,- వివాహ సంబంధాలు ఉండరాదు<br>అన్న-చెల్లి మధ్య, అక్క-తమ్ముడు మధ్య - వివాహ సంబంధాలు ఉండరాదు |
| 6 | నివాసం | వివాహ జంట నివసించే ప్రదేశం |
| 7 | అధికారం | వివాహం అనంతరం తీసుకొనే అధికారం |
| 8 | స్థిరత్వం | స్థిరత్వానికి, విడాకులకు మధ్య విలోమ సంబంధం ఉంటుంది. |

**డి. మలినోస్కీ ప్రకారం**

## I. ఏకవివాహం:

ఒక వ్యక్తి ఏకకాలంలో ఒకే వ్యక్తిని వివాహం చేసుకుంటే ఆ వివాహ రూపాన్ని దంపత్ వివాహం / ఏకవివాహం అంటారు.

ఉదా: ఖాసీ, చెంచు, లఖర్, అంగామి, అవో, డాఫ్ల

**i. ఏకకాలిక ఏక వివాహం:** ఏ నిర్దిష్ట కాలంలో అయిన ఒక్కరే ఉంటారు. అందుకు కారణం భార్య మరణించినా, విడాకుల ద్వారా విడిపోయినా, అతను మరలా వివాహం చేసుకుంటాడు.

ఉదా: హిందూ సమాజం.

**ii. జీవితాంతపు ఏక వివాహం:** జీవితాంతం ఒకే భాగస్వామితో ఉంటే దాన్ని జీవితాంతపు ఏక వివాహం అంటారు.

ఉదా: సనాతన హిందూ సమాజం.

## II. బహు వివాహం:

ఒక స్త్రీ అనేక మంది భర్తలను కల్గి ఉంటుంది. ఒక పురుషుడు అనేక మంది స్త్రీలను కల్గి ఉంటాడు.

**i. బహు భార్యత్వం :** ఒక పురుషునికి ఏకకాలంలో పలువురు భార్యలు ఉంటారు. 2 రకాలు,

**a. భగినీ బహుభార్యత్వం:** పురుషునికి భార్యలందరూ కూడా అక్కాచెల్లెళ్ళు అయి ఉంటారు.

ఉదా : బైగా, భగత, నాగా, గోండు, ముండా, ఇబల్స్ .

**b. అభగినీ బహుభార్యత్వం:** భార్యలందరూ అక్కచెల్లెళ్ళు అయి ఉండరు.

ఉదా - నాగాలు, గోండ్ తెగ, ముత్తనన్, పళియన్

**బహు భర్తృత్వం :** ఒక స్త్రీకి ఏకకాలంలో పలువురు భర్తలు ఉంటారు.

ఉదా: తోడా (పాండవుల వంశానికి చెందిన వారిగా పేర్కొంటారు.) ఖాసాలు, లెఫ్చాలు, నాయర్లు

ఇవి 3 రకాలు.

a. సోదర బహుభార్యత్వం: ప్రాచీన కాలంలో అతిసాధారణమైన వివాహరూపం. దీన్ని ప్రకారం అన్నదమ్ములు అందరూ కూడా ఒకే మహిళను వివాహం చేసుకోవడం.

ఉదా: తోడాతెగ, ద్రౌపది.

b. అసోదర బహుభర్తృత్వం: ఈ వివాహంలో ఒక స్త్రీ ఎంత మందినైనా వివాహం చేసుకోవచ్చు. ఆ స్త్రీని వివాహం చేసుకునే వారంతా సోదరులు కావలసిన పనిలేదు.

ఉదా: జౌన్సర్ బవార్ ప్రాంతపు "ఖాసా" తెగ.

c. కుటుంబ బహుభర్తృత్వం: ఉదా: తోడా, నాగా, ఖాసీ

## III. బహుభార్యభర్తృత్వం:

కొన్ని తెగల్లో బహుభార్యత్వం, బహుభర్తృత్వం రెండూ కలిసి ఉంటాయి. ఈ రకమైన పద్ధతిని బహుభార్యా భర్తృత్వం అంటారు

వివాహ భాగస్తులు

| వివాహం | వివాహ భాగస్తులు |
|---|---|
| బహిర్ వివాహం | వ్యక్తి తన గ్రామానికి, వంశానికి, గోత్రానికి చెందిన వారిని కాకుండా ఇతర వ్యక్తులను వివాహం చేసుకోవడం.<br>ఇవి 3 రకాలు :<br>1) గ్రామ బహిర్ వివాహం నాగా, ముండా |

| | |
|---|---|
| | 2) గోత్ర బహిర్ వివాహం - ఖాసీ, గోండు<br>3) వంశ బహిర్ వివాహం - గోండు<br>దీని వల్ల రక్త సంబంధికుల మధ్య వివాహాలు తగ్గి, జన్యు సంబంధమైన వ్యాధులు రాకుండా నివారించవచ్చు.<br>ఇతర సమూహాలతో సంఘీభావం ఏర్పాటు.<br>గోత్ర బహిర్ వివాహం దాదాపు అన్ని గిరిజన సమాజాల్లో కనబడును |
| అంతర్ వివాహం | స్వసమూహంలోని వారిని వివాహం చేసుకోవడం. ఒక సంస్కృతివారు, అదే సంస్కృతి కలిగి ఉన్న వారితో సంబంధాలు ఏర్పర్చుకొని, తమ స్వీయ సంస్కృతిని కాపాడుకుంటారు.<br>ఉదా: బిల్లు, తోడా, గోండు, కోయ, బగత |

**వివాహాలు – రకాలు**

## ఓలీ (కట్నం) చెల్లించడం ద్వారా వివాహం:

ఒక స్త్రీని వివాహం చేసుకోవాలంటే ఆమెకు తగిన విలువ ధనరూపంలో చెల్లించగలిగి ఉండవలెను. కన్యాశుల్కం చెల్లించి, వివాహం చేసుకొన్న భార్య వేరొకనితో వెళ్ళిపోయినపుడు ఆ రెండవ భర్త ఆమె యొక్క మొదటి భర్తకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది.

ఉదా: నాగా, పోలు, కోట, హిదట్టాలు (ఆదిమ తెగలు)

**వినిమయ వివాహం :** వరుని కుటుంబం వారు కట్నానికి బదులుగా తమ ఇంటి ఆడపిల్లను ఇస్తారు. వరుని చెల్లెల్ని లేదా మరొక బంధువును గాని (అనగా రెండు కుటుంబాల మధ్య 2 వివాహాలు జరుగును) ఇచ్చి వివాహం చేస్తారు.

ఉదా: గోండులు, మురియా, బైగాల, బగద, కోయ, సవర.

**అనాహుత వివాహం :** స్త్రీ తనకు నచ్చిన యువకుడి ఇంట్లో నేరుగా ప్రవేశించి, ఆ యువకుడికి ఇష్టం లేకపోయినా ఆ ఇంటి కోడలిగా ప్రవర్తిస్తుంది. తల్లిదండ్రులు ఆమెను హింసించిన ఇల్లు వదలదు. చివరకు తల్లిదండ్రులు ఆమెను అంగీకరిస్తారు. ఉదా: కమార్, హో (మధ్యప్రదేశ్)

**అనులోమ వివాహం :** ఉన్నత వర్గంలోని పురుషుడు క్రింది వర్గంలో ఉన్న స్త్రీని వివాహం ఆడటం.

## ప్రతిలోమ వివాహం :

క్రింది వర్గంలోని పురుషులు పై వర్గంలోని స్త్రీని వివాహం చేసుకోవడం

**ప్రయోగ వివాహం :** రాజస్థాన్ లోని భిల్లులు (హోలి పండుగ రోజు) కృష్ణాష్టమి రోజున ఉట్టిని చేధించిన అవివాహిత పురుషునికి ఆ గ్రామం నందు గల ఏ కుటుంబానికి చెందిన అవివాహిత స్త్రీని వివాహం చేసుకునే హక్కు లభిస్తుంది. ఇది స్వయంవరంను పోలి ఉంటుంది.

నోట్: పైన తెలిపిన జీవిత భాగస్వామి ఎంపికలు ఒకప్పుడు అధికంగా ఆచరించబడిన, ప్రస్తుతం గిరిజనులు ఆధునీకరణకు లోనవడం మరియు విద్యాస్థాయిలు పెరగడం వల్ల అధికంగా సంప్రదింపుల ద్వారానే జీవిత భాగస్వామి ఎంపిక ఉంటుంది.

వివాహం-సిద్ధాంతాలు

| క్ర.స. | సిద్ధాంతం | ప్రాముఖ్యత |
|---|---|---|
| 1 | మానసిక విశ్లేషణ సిద్ధాంతం | ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది - "సిగ్మండ్ ఫ్రాయిడ్"<br>దీని ప్రకారం కొడుకు తల్లివైపుకు, కూతురు తండ్రి వైపుకు ఆకర్షింపబడతారు<br>పెద్దల భయం చేత పిల్లలు తమ కోర్కెలను బలవంతంగా అనచుకుంటారు |
| 2 | బాల్య స్నేహ సిద్ధాంతం | దీన్ని 'వెస్టర్మార్క్' ప్రతిపాదించాడు. దీన్ని ప్రకారం ఒకే కుటుంబంలో నివసించే పిల్లలు ఒకరినొకరు ఆకర్షించుకోలేకపోయి పరిచయం బాగా ఉన్నందున ఒకరి లోటుపాట్లు మరొకరికి తెలుస్తాయి. |
| 3 | ప్రజనన సిద్ధాంతం | దీన్ని ప్రతిపాదించినది "డేవిడ్ అబెరుల్."<br>జంతువుల్లో స్వరాసిస్థ ప్రభావం మానవ సమాజంపై ఉంటుంది. |

| | | |
|---|---|---|
| 4 | కుటుంబ చీలికా సిద్ధాంతం | దీన్ని ప్రతిపాదించినది "మలినోస్కి" |
| 5 | సహకార సిద్ధాంతం | దీన్ని ప్రతిపాదించినది "టైలర్" విశ్లేషణ చేసినది "లెస్లీవైట్" |

**వివాహ సంప్రదాయాలు**

1. **బ్రాహ్మవివాహం :** విద్య, సదాచారాలున్న యువకుడికి కన్యాదాత స్వయంగా పిలిచి, వస్త్రాలంకారాలతో కన్యనిచ్చి చేసే వివాహం, కన్య తండ్రి తన ఇష్టప్రకారం అల్లుడిని ఎంచుకునే పద్ధతి.
2. **దైవవివాహం :** యజ్ఞయాగాదులు నిర్వహించగలిగే తెలివితేటలు, జ్ఞానం కలిగిన వ్యక్తికి కూతురునిచ్చి చేసే వివాహం.
3. **అర్షవివాహం :** కన్య తండ్రి వరుడి నుంచి రెండు గోవులను బహుమానంగా తీసుకొని, దానికి ప్రతిఫలంగా కూతురునిచ్చి చేసే వివాహం. కన్యాదాత వరుడి నుంచి గోవులను తీసుకోవడాన్ని ధర్మార్థంగా భావిస్తారు.
4. **ప్రాజాపత్యవివాహం :** కన్యాదాత వధూవరులిద్దరూ ధర్మబద్ధంగా జీవితాన్ని గడపడని ఆశీర్వదిస్తూ కన్యాదానం చేస్తూ చేసే వివాహం.
5. **అసుర వివాహం :** (అప్రశస్థ వివాహాలు) వరుడు కన్యాదాతకు కొంత డబ్బిచ్చి వధువును తీసుకొని వెళ్లి వివాహం చేసుకోవడం,
6. **గాంధర్వం:** వధూవరులిద్దరూ ఇష్టపడి, తల్లిదండ్రుల ప్రమేయం లేకుండా చేసుకునే వివాహం.
7. **రాక్షస:** స్త్రీ అంగీకారం లేకుండా, అవసరమైతే ఆమె బంధువులను పక్కకు తప్పించి, బలవంతంగా తీసుకెళ్లి వివాహం చేసుకోవడం.
8. **పైశాచికం:** స్త్రీ నిద్రాణస్థితిలో లేదా అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు. బలవంతంగా తీసుకెళ్లి పెళ్లి చేసుకోవడం.

Toppersnotes
Unleash the topper in you

# 4 CHAPTER

# కుటుంబం

# Family

ఫ్యామిలీ అనే ఆంగ్ల పదం ఫేములస్ Famulus = (సేవకుడు) అనే రోమన్ పదం నుండి (లేదా) ఫెమిలియా (Familia = కుటుంబం అనే లాటిన్ పదం నుండి ఏర్పడింది. పిల్లలను కనడం, పెంచడం, విధులను నిర్వహించడానికి, స్థిరమైన లైంగిక సంబంధాలు గల సమూహమే కుటుంబమని మెకైవర్ నిర్వచించాడు. ఇది సామాజిక జీవితానికి, సాంఘికీకరణకు పునాది/ఏజెన్సీ, "మేము అనే భావనకు పుట్టినిల్లు. ఇది సామాజిక వ్యవస్థ యొక్క నిర్మాణాత్మక, అతిచిన్న, సరళ, ముఖ్యమైన, మూల, ప్రాథమిక ప్రమాణము (Fundamental or Basic Unit). వివాహం కుటుంబ వ్యవస్థకు పునాది. అంతర్జాతీయ కుటుంబ దినంగా మే 15 ను జరుపుకుంటారు .

## కుటుంబ ఆవిర్భావ సిద్ధాంతాలు

**స్వైర వివాహ సిద్ధాంతం :**

ప్రతిపాదించినది - ఫ్లీస్.

★ దీని ప్రకారం లైంగిక ప్రక్రియలు పైన నియంత్రణ లేకుండా ఉన్న పురాతన సమాజాల నుండి కుటుంబం ఆవిర్భవించినది. మోర్గాన్ ప్రకారం ప్రాచీన సమాజంలో స్వైరితం ఉండేది

**పితృవంశీయ కుటుంబ సిద్ధాంతం :**

★ విస్తరించినది - హెన్రీ

★ దీన్ని బలపరిచినది - అరిస్టాటిల్, ప్లేటో

★ దీని ప్రకారం పురుషుడు ఆధిక్యతను ప్రదర్శిస్తాడు. కావున మొదటగా ఏర్పడిన కుటుంబం పితృవంశీయ రకానికి చెందినది.

**మాతృవంశీయ కుటుంబ సిద్ధాంతం :**

★ దీన్ని వివరించినది బ్రిఫాల్ట్ పురాతన సమాజాలలో విచ్చలవిడి శృంగారం ద్వారా జన్మించిన పిల్లలకు బాధ్యత వహించి తల్లి మాత్రమే కుటుంబాన్ని ఏర్పర్చేది.

**పరిణామ సిద్ధాంతం :**

★ ప్రతిపాదించినది - మోర్గాన్ ఇతను రాసిన గ్రంథం - The ancient society

★ ఇది పరిణామక్రమంలో అనేక అంశాలు కుటుంబ ఆవిర్భావానికి తోడ్పడినవని తెలిపినది.

**ఏకపత్నీ సిద్ధాంతం :**

★ ప్రతిపాదించినది- వెస్టర్ మార్క్

★ ఇతను రాసిన గ్రంథం - The History of Human Marriage.

★ బలపరిచినది - ఛార్లెస్ డార్విన్ జుకర్మన్, మలినోస్కీ

★ దీని ప్రకారం ఒక పురుషుడు తన అవసరాలు, కోరికలు తీర్చుకోవడానికి ఒక స్త్రీ సరిపోతుందని నమ్మడం

**బహుళకారక సిద్ధాంతం**

★ ప్రతిపాదించినది - మెకైవర్, రాల్ఫ్లింటన్,

★ అనేక కారకాలు కుటుంబ ఏర్పాటుకు తోడ్పడును.

★ Ex : మైథునం (Sex), ప్రత్యుత్పత్తి, ఆర్థిక వ్యవస్థాపన.

★ నోట్ : సమాజం ప్రాథమిక దశలో స్వైరితం ఉండగా, ప్రస్తుతం ఏక వివాహ కుటుంబం మనుగడలో ఉంది.

★ కుటుంబం - విధులు

★ " సమాజ వ్యవస్థాపన కోసం మౌళికమైన సమూహంగా ఏర్పడిన కుటుంబం ముఖ్యంగా 3 విధులను నిర్వర్తిస్తుంది.

**1. దైహిక విధులు**

★ వివాహ వ్యవస్థ వలన స్త్రీ, పురుషులు లైంగిక తృప్తిని పొందుతూ సాహచర్యాన్ని, ప్రేమనురాగాలను తృప్తి పరుచుకుంటు, సంతానాన్ని కని, వారిని సంరక్షించి, భాధ్యతాయుతమైన సమాజ సభ్యులుగా తీర్చిదిద్దుతారు.

**2. సామాజిక విధులు**

★ సంతానం రక్షణకు ఏర్పడిన ప్రాథమిక సమూహం వ్యక్తి సామాజీకరణానికి తోడ్పడుతుంది.

★ సామాజిక నియంత్రణకు కుటుంబమే ప్రధాన పాత్ర వహిస్తుంది.

★ అన్యోన్య సహకారం, పరస్పర మైత్రి, ధర్మాధర్మాలు మొ॥న సామాజిక విధులను కుటుంబం నేర్పిస్తుంది.

**3. ఆర్థిక విధులు**

★ మానవుని ప్రాథమిక అవసరాలు అయిన తిండి, బట్ట, వసతిని కుటుంబమే కల్పిస్తుంది.

★ ఆర్థిక భద్రతకు ప్రథమ సోపానం కుటుంబం, ఆస్తి, వారసత్వ సంక్రమణకు కుటుంబం ఒక సాధనం.

★ వయస్సు, లింగబేధం, అంతస్తు, అధికారం, బంధుత్వం ఈ విధంగా శ్రమ విభజన చేసేది కుటుంబం.

★ క్లుప్తంగా చేర్చాలంటే లైంగిక తృప్తి, సంతానోత్పత్తి, అనురాగం, సహజీవనం లేకపోతే సమాజమే వుండదు. ఆర్థిక విధులు లేకుంటే జీవితమే వుండదు, సంరక్షణ, పోషణ మొ॥వి లేకుంటే సంస్కృతి వుండదు.

**కుటుంబం నిర్మాణం**

★ కుటుంబ నిర్మాణానికి వివాహం, వంశానుక్రమం, నివాసం, అధికారం, వారసత్వ సంక్రమణం, సభ్యత్వం వంటి అంశాలు దోహదం చేస్తాయి.

★ కుటుంబ వ్యవస్థ, వివాహ వ్యవస్థ పరస్పరాధారాలు/ కనుక వివాహ రూపాన్ననుసరించి కుటుంబ రూపాలు ఏర్పడుతాయి. Ex: ఏక వివాహ న్యాయాన్ని అనుసరించి ఏక వివాహ కుటుంబం

★ బహు భార్యత్వాన్ని అనుసరించి బహు భార్యత్వపు కుటుంబనీ (UP లోని హిమాలయ ఉపభాగం)

★ బహు భర్తృత్వాన్ని అనుసరించి - బహు భర్తృత్వ కుటుంబాలు ఏర్పడుతాయి. లఢఖోని బౌద్ధులు

**వంశానుక్రమం :**

★ వంశానుక్రమాన్ని అనుసరించి కుటుంబ రూపం వుంటుంది.

a) **పితృ వంశీయ కుటుంబం :** తండ్రిని మూలజనకునిగా పరిగణించి, తండ్రి బంధువులతో పొత్తు పెట్టుకొని, ప్రతి వ్యక్తి తన తండ్రినే వంశ కర్తగా గ్రహిస్తారు. ఉదా : ఓరాన్, హెూ, ఖరియా

b) **మాతృ వంశీయ కుటుంబం :** తల్లి మూలజననిగా వుండి, తల్లి బంధువులతో పొత్తు పెట్టుకొని, ప్రతి వ్యక్తి తన తల్లినే వంశ కర్తగా గ్రహిస్తారు. ఉదా : ఖాసీ, నాయర్స్

c) **ద్వంద్వ వంశానుక్రమం :** మాతృ వర్గంతోను, పితృవర్గంతోను పొత్తు కుదుర్చుకొని ఆ రెండు పక్షాల వారిని మూల పురుషులుగా గ్రహించే కుటుంబం. ఉదా : సూల(ఇండోనేషియా)

d) **ద్విపార్శ్వ వంశీయ కుటుంబం :** కొన్ని సమాజాలలో ఒకే దంపతులకు పుట్టిన సంతానంలో కొందరిని మాతృ వంశానుక్రమంతోను, కొందరిని పితృ వంశానుక్రమంతోను గుర్తిస్తారు.

★ ఉదా : బ్రెజిల్ లోని అప్పినయ అనే సమాజంలో స్త్రీ సంతానం అంతా మాతృ వంశానుక్రమంతోను, పురుష సంతానం అంత పితృ వంశానుక్రమంతోను గుర్తిస్తారు. ఈ విషయాన్ని తన "Social Structure" అనే గ్రంథంలో తెలిపినది - మార్డోక్

**నివాసం :**

★ **పతి స్థానిక కుటుంబం :** ఈ పద్ధతిలో వివాహానంతరం భార్యాభర్తలు భర్త గృహంలోనే కాపురం చేస్తారు. Ex : ఒరాన్, హో

★ **పత్ని స్థానిక కుటుంబం :** ఈ పద్ధతిలో వివాహానంతరం భార్యా భర్తలు భార్య గృహంలో కాపురం చేస్తారు. Ex: ఖాసీలు

★ **మాతుల స్థానిక కుటుంబం :** ఈ పద్ధతిలో వివాహానంతరం భర్త తన మేనమామ ఇంటికి పోయి నివాసం ఏర్పరుచుకుంటారు. ఉదా: కేరళలోని నాయర్స్

★ **ద్వి స్థానిక కుటుంబం :** ఈ పద్ధతిలో వివాహానంతరం భార్య భర్త లిద్దరి సమ్మతితో భార్య పుట్టింటికి గాని, భర్త పుట్టింటికి గాని వెళ్ళి కాపురం చేస్తారు. ఉదా: సాధారణ భారతీయ సమాజం

★ **నూత్న స్థానిక కుటుంబం :** ఈ పద్ధతిలో వివాహానంతరం భార్య భర్తలిద్దరు ఏ ఒకరింటికి వెళ్ళకుండా వారికి ఇష్టం వచ్చిన చోట కాపురం పెడతారు. Ex: చెంచులు

**అధికారం :**

ఎ) **పితృస్వామిక/మూలక కుటుంబం (Patriarchal family) :** కుటుంబంలో తండ్రి అధికారం ఉంటే దానిని పితృ అధికారం అని, ఆ కుటుంబాన్ని పితృమూలక కుటుంబం అని అంటారు.

బి) **మాతృస్వామిక/మూలక కుటుంబం (Matriarchal family):** కుటుంబంలో తల్లి అధికారం ఉంటే దానిని మాతృ అధికారం అని, ఆ కుటుంబాన్ని మాతృ మూలక కుటుంబం అని అంటారు.

Note: మాతృస్వామిక సిద్ధాంతానికి సంబంధించిన వ్యక్తులుగా మెక్లెనన్, మోర్గాన్ మరియు జంక్స్ ను పిలుస్తారు. జంక్స్ ప్రకారం మాతృస్వామిక కుటుంబం సమాజ ఆవిర్భావానికి దారితీయును.

## విస్తృత కుటుంబం :

ఇందులో రెండు గాని, మూడుకాని, అంతకన్నా ఎక్కువ తరాల వారు గాని ఉంటారు.

**A) ఏక స్థానిక విస్తృత కుటుంబం :**

1. **పతి స్థానిక విస్తృత కుటుంబం :** దీనిలో ఒకరో ఇద్దరో సోదరులు, వారి భార్యలు, వారి అవివాహితమయిన కొడుకులు, కూతుళ్ళు, వివాహితులైన కొడుకులు, వారి భార్యలు, సంతానం వుంటారు.

★ సమిష్టి సంపాదనను కుటుంబ సంక్షేమానికి వినియోగించే అధికారం కుటుంబ పెద్దకు వుంటుంది.

★ ఇవి భారతదేశంలో గ్రామాలలోను, బస్తీలలోను ఉన్నాయి.

★ **పత్నీ స్థానిక విస్తృత కుటుంబం :** దీనిలో ఒకరో, ఇద్దరో అక్కచెల్లెళ్ళు, వారి అవివాహిత, వివాహిత ఆడబిడ్డలు, వారి బిడ్డల బిడ్డలు ఉంటారు. వారి భర్తలు గాని, వారి బిడ్డల భర్తలు వేర్పాటు వాళ్ళ లాగా వుంటారు.

★ స్త్రీలలో జ్యేష్ఠురాలిదే అధికారం. ఇవి కేరళలోని నాయర్ అనే కులంలోను మరియు అస్సాం, మేఘాలయ రాష్ట్రాలలో ఖాసి, గారో అనే గిరిజన సమాజంలోను ఉన్నాయి.

★ **మాతుల స్థానిక విస్తృత కుటుంబం :** జి.పి. మర్డోక్ బ్రిటీష్ కొలంబియాలోని 'హైదా అనే సమాజంలో ఉన్న ఈ రకం కుటుంబాల గురించి వివరించారు.

★ 10 సం॥ల వయస్సున్న బాలురు తమ ఇంటి నుండి వెళ్ళి మేనమామ గృహంలో స్థిరపడి ఇంటిని, ఆస్తిని వారసత్వ సంక్రమణంగా పొంది, మేనమామ కూతురును వివాహం చేసుకుంటారు.

★ **ద్విస్థానిక విస్తృత కుటుంబం :** దీనిలో దంపతులు, వారి కొడుకులలో కొంతమంది, కూతుళ్ళలో కొంతమంది వారి మనుమలలో కొంతమంది, మనుమరాళ్ళలో కొంతమంది కుటుంబంలో సభ్యులుగా వుంటారు. ఇటువంటి కుటుంబాలు బాగా అరుదు.

★ **బహు భర్తృత్వ కుటుంబం :** దీనిలో ఒక స్త్రీ ఆమె భర్తలు, వారి వల్ల ఆమె పొందిన సంతానం ఉంటారు.

★ ఉదా : తోడాలు, టిబెట్లోని కొన్ని సమాజాలు, తియ్య అనే సమాజం. ఖాసా

★ **ఖాసా కుటుంబం**

★ ఖాసా కుటుంబ పెద్ద - సయానా'

★ సయానా భార్యను 'సయాని అంటారు.

★ ఈ సమాజంలో అధికసంతానాన్ని ఇష్టపడుతారు.

★ ఈ స్త్రీకి ద్వంద ప్రమాణ నైతిక ప్రవర్తన ఉంటుంది.

★ ఉదా : పుట్టింట్లో ఉన్నప్పుడు ఆధ్యాంతీ అత్తవారింట్లో ఉన్నప్పుడు – ర్యాంతి

★ **బహు భార్యత్వ కుటుంబం :** దీనిలో ఒక వ్యక్తి, అతని భార్యలు, అతని సంతానం సభ్యులుగా ఉంటారు

★ **భారతదేశంలో సమిష్టి లేదా ఉమ్మడి కుటుంబం:** ఐరావతి కార్వే ప్రకారం 3,4 తరాలకు చెందిన వ్యక్తులతో కూడిన విషమస్తరీయ కుటుంబమే ఉమ్మడి కుటుంబం. అదేవిధంగా కార్వే ఉమ్మడి కుటుంబాన్ని విస్తృత బంధు సమూహంగా పేర్కొంది.

★ దక్షిణ భారత దేశంలో కంటే ఉత్తర భారత దేశంలో సమిష్టి కుటుంబ నిర్మాణం ధృఢంగా వుంది.

★ రాత్రి టి.కె. ఊమెన్ ప్రకారం ప్రస్తుతం ఉన్నతవర్గాలలో సమిష్టి కుటుంబం, నిమ్న-మధ్యతరగతి వర్గాలలో ప్రాథమిక కుటుంబాలు ఉన్నాయి

★ **సమిష్టి కుటుంబం లక్షణాలు:** ఏక నివాసం లేదా బ్రహు నివాసం, ఒకే కిచెన్ గది ఉండడం

★ సభ్యులందరి మధ్య బందుత్వపరంగా సధృడత.

★ మగవాళ్ళు ఆస్తికి హక్కుదార్లుగా ఉమ్మడి ఆస్తిని కలిగి వుండటం.

- ★ స్త్రీలు తమ పోషణకు హక్కుదారుగా వుంటారు.
- ★ కర్తగా పిలువబడే కుటుంబ పెద్ద కుటుంబ కార్యకలాపాలను నడుపుతూ ఉంటాడు.
- ★ Note : ప్రస్తుత కుటుంబ వ్యవస్థ చాలా వరకు తన సాంప్రదాయక ప్రకార్యాలను (విధులను) కోల్పోతున్నది.
- ★ **సమిష్టి కుటుంబం యొక్క నిర్మాణం:** దీనిని ఒక రకమైన విస్తృత కుటుంబంగా పేర్కొనవచ్చు.
- ★ 3,4 తరాలకు చెందిన వ్యక్తులతో కూడిన విషమస్తరీయ కుటుంబంగా విస్తరించి వుంటుంది.
- ★ ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది సోదరులు, వారి భార్య పిల్లలతో కూడిన సమస్తరీయ కుటుంబంగా వుంటుంది.
- ★ ఉమ్మడి కుటుంబంలో దాంపత్య సంబంధానికి ప్రాధాన్యం ఉన్నప్పటికి రక్త సంబంధం కన్నా అధిక ప్రాధాన్యం ఇవ్వకూడదు. ఒక వేళ ఇస్తే అది ఉమ్మడి కుటుంబ విచ్ఛిన్నానికి దారి తీస్తుంది.
- ★ **సమిష్టి కుటుంబం–ప్రయోజనాలు:** వ్యవసాయ కమతాలు పెద్దగా ఉంటాయి.
- ★ నిరుద్యోగులకు, వికలాంగులకు, విధవలకు రక్షణగా నిలుస్తుంది.
- ★ సాంఘిక, ఆర్థిక భద్రతను కల్పిస్తుంది.
- ★ సమిష్టి బాధ్యతలను కల్పిస్తుంటుంది.
- ★ సాంఘిక సద్గుణాలను అలవరుస్తుంది.
- ★ భారత్ లో ఆస్తిపంపకం
- ★ **మితాక్షర సంప్రదాయం :** వీటిని మొదటగా గుర్తించినది - కోల్ బ్రూక్.
- ★ మితాక్షర సాంప్రదాయంలో ఒక వ్యక్తి పుట్టుకతోనే తన తండ్రి వంశానికి చెందిన పూర్వీకుల ఆస్తిలో సహభాగస్వామి త జీవించి ఉండగానే కొడుకు ఆస్తి పంపకాన్ని కోరవచ్చు.
- ★ పురుషులతో పోల్చితే స్త్రీలు సమాన హక్కును కలిగి ఉండరు. ఒకవేళ కుమారుడు లేకపోతే వీరికి ఆస్తి హక్కు. దీని ప్రకారమే హిందూ వారసత్వ చట్టం-1956 రూపుదిద్దుకుంది. అయితే ఈ చట్టానికి 2005 లో చేసిన సవరణ ప్రకారం కూతుర్లు కూడా ఆస్థిలో సమాన వాటాదారులుగా గుర్తించబడ్డారు.
- ★ ఉదా: బెంగాల్, అస్సాం తప్ప భారతదేశమంతా అమలులో ఉన్నది.
- ★ **బి) దాయభాగ సాంప్రదాయం :** ఇది అస్సాం, బెంగాల్లలో అధికారికంగా కనబడును.
- ★ దీనిలో తండ్రి జీవించినంత కాలం కొడుకు ఆస్తి పంపకం చేయమని అడిగే వీల్లేదు.
- ★ తమ పూర్వీకుల ఆస్తికి తండ్రే సంపూర్ణ యాజమాన్యం.
- ★ తండ్రి మరణించిన తరువాతనే కొడుకుకి ఆస్తి చెందును
- ★ **నాయర్ కుటుంబం (కేరళ) :** ఇది మాతృస్వామిక కుటుంబ వ్యవస్థం దీనిలో సోదరసోదరీమణులు మరియు వారి పిల్లలు శాశ్వత సభ్యులుగా ఉంటారు.
- ★ వీరి కుటుంబమును తారవాడ్ అంటారు. ఈ కుటుంబం పరస్పర ఒప్పంద ప్రాతిపదికన చిన్నచి కుటుంబాలుగా విడిపోతే, ప్రతీ కుటుంబాన్ని తవారిస్ Tavazhis) అంటారు.
- ★ వీరి కుటుంబ పెద్దను కర్ణవన్ అంటారు.
- ★ ఈ కుటుంబంకు మగదిక్కు ఆ స్త్రీ యొక్క పెద్ద సోదరుడు.
- ★ వీరి సమాజంలో బాలికలకు 7 నుండి 12 సం॥ మధ్య వయస్సులో వివాహం చేసేవారు.
- ★ ఆ తరువాత దంపతులు ఇద్దరూ మూడు రోజుల పాటు ప్రత్యేకమైన ప్రదేశంలో గడిపేవారు. ఈ సమయంలో వీరి మధ్య లైంగిక సంపర్కం జరగవచ్చు, జరగకపోవచ్చు.
- ★ 3 రోజుల తరువాత దంపతులు ఇద్దరిని ఆచారపరమైన స్నానం చేయించి శుద్ధి చేసేవారు.
- ★ దీని తరువాత భర్తకు, భార్యపై ఎటువంటి అధికారాలు, బాధ్యతలు ఉండవు. కాని భార్య ఆ భర్త చనిపోయినపుడు కర్మకాండను పాటించి తాళిని తీసివేయాలి.
- ★ ఆ స్త్రీ పుష్పవతి అయిన పిమ్మట ఇంటికి నంబూద్రి బ్రాహ్మణులు సందర్శన భర్తలుగా) (Visiting Husbands) వచ్చి ఆమెతో మైదునం (Intercourse) జరిపేవాడు
- ★ ఆ స్త్రీ గర్భం దాల్చినప్పుడు ఇలాంటి భర్తలలో ఒకరు ముందుకు వచ్చి పురుడు పోయడానికి ఆమె ఖర్చును భరించేవాడు. కాని ఇతనిని ఆ శిశువుకు తండ్రిగా పిలువడానికి వీలులేదు.

- ★ వీరి సమాజంలో 'సత్పుత్వంకు ' గుర్తింపులేదు .
- ★ ప్రస్తుతం ఈ కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమైనది .
- ★ **నంబూద్రి బ్రాహ్మణ కుటుంబం (కేరళ) :** ఇది పితృస్వామిక కుటుంబ వ్యవస్థ కుటుంబాన్ని ఇల్లోమ్ అంటారు.
- ★ మితాక్షర చట్టం ప్రకారం వ్యవహరిస్తుంది. పెద్ద కుమారుడు ఆస్తికి వారసుడు.
- ★ పెద్ద కుమారుడు ఆస్తిని వారసత్వంగా పొందినప్పటికి ఆస్తిలో ఏ భాగాన్ని కూడా అమ్మకం లేదా కానుకు రూపంలో ఇతరులకు ఇవ్వడం కుదరదు. ఇటువంటి లక్షణాన్ని మరుమక్కతాయం (Marumak kathayam_ అంటారు.
- ★ కుటుంబం పెద్దను 'వ్యవహారకర్త' అంటారు.
- ★ స్త్రీలకు కూడా ఆస్తిహక్కు ఉంటుంది.
- ★ ఆస్తిని శాశ్వతంగా పరాధీనం చేయడానికి వారు కూడా తమ అనుమతిని తెలియజేయాల్సి ఉంటుంది.
- ★ వితంతువు ఒక కుమారున్ని దత్తత తీసుకొనే హక్కు, ఆస్తిలో వాటాని ఇచ్చే హక్కు కలిగివున్నది

Toppersnotes
Unleash the topper in you